ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.
111969

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
డిస్ప్లే 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 8—00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు .. 2—00
కంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు, .. 4—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" నికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వేసవికి విలలు ధరించుటకు
సీజన్ ప్రత్యేకించిన
బాబా సూట్లు—స్పోర్ట్ షర్ట్స్
"టి" షర్ట్స్—ఫ్రాక్స్—సాక్స్
వైలు మరియు ఆకర్షణీయమైన అనేక రకాలు గలవి
బుల్ చంద్ కంపెని
అబిడ్ రోడ్, హైదరాబాద్, ఫోన్: 41233
(Khan & Sons)

సంపుటి 8 : సంచిక 242 * సికిందరాబాద్ 10—6—1968 సోమవారం * 4 పేజీలు: 12 పైసలు

సైనికులతో ఘర్షణలో పందుమంది నాగాపిద్రోహుల మరణం

జార్జిబిడా కు పారిస్‌లో స్వాగతం

అరెస్టు వారంటు ఉపసంహరణ

పారిస్, జూన్ 9 (ఎ ఎఫ్ పి)

అల్జీరియాను ఫ్రెంచిపాలనలో ఉంచడానికి యత్నించిన మితవాద శ్వేతజాతీయుల దౌర్జన్య సంస్థ నాయకుడు జూలీ పర్షాని జారిబిడాల్ నిన్న పారిస్ కోర్టుకు లొంగిపోయారు వెంటనే 1962లో అయన అరెస్టుకై విడుదల చేసిన వారంటును రద్దుచేస్తూ కోర్టు ఉత్తర్వుచేసినది.

అనంతరం బిడాల్ కోర్టు బయటకు వచ్చి "స్వతంత్ర పౌరుడుగా తిరిగి ఫ్రాన్స్‌లో ప్రవేశించగలిగినందుకు హర్షం" ప్రకటించారు గత కొంత కాలంగా బెల్జియం లో విశ్రాంతి తీసుకొంటున్న బిడాల్ నిన్న పారిస్‌లో ఇళ్ళకుడుకు వచ్చారు. ఫ్రెంచి భద్రతా దళాలు పరిపాలనా పెళ్ళి అయినను మరికొంత గా పారిస్ తిరుగు వచ్చాయి

జాకిర్ హుసేన్‌కు డాక్టరేట్ ప్రదానం

బుడాపెస్ట్, జూన్ 9 (పి.టి.ఐ)

హంగేరియన్ ప్రజాస్వామ్యపక్షపాతం, కాలాభివృద్ధికి కృషి చేసినందుకు గౌరవ మాచరణగా రాష్ట్రపతి జాకిర్ హుసేన్‌కు ఎత్వోస్ లారాండ్ విశ్వవిద్యాలయం వారు రాజకీయ, న్యాయశాస్త్రాలలో డాక్టరేట్‌ను నిన్న ప్రదానం చేశారు.

1961లో హంగేరీసందర్శించినప్పుడు డాక్టర్ రాధాకృష్ణన్‌కు కూడా ఈ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు.

తొమ్మిదిమంది మిజో తిరుగుబాటుదార్ల కాల్చివేత

షిల్లాంగ్, జూన్ 9 (పి.టి.ఐ)

మిజో పర్వత ప్రాంతాలలోని ఆంగ్లేలో సెక్యూరిటీ దళాలు తొమ్మిదిమంది మిజో తిరుగుబాటు దార్లను కాల్చివేసారు.

సంఘర్షణ అనంతరం సెక్యూరిటీ దళాలు తిరుగుబాటుదార్ల దాడులు ప్రవేశాలపై దాడిచేసి అయ ధాలను మందుగుండు సామగ్రిని స్వాధీనపరచుకున్నారు.

తీవ్రవాదులతో రహస్య స్థావరం నుండి నిపుణ

కోహిమా, జూన్ 9 (యు ఎన్ ఐ)

జెట్టో మా అనే గ్రామం వద్ద సెక్యూరిటీ దళాలతో జరిగిన సంఘర్షణలలో పద మందికి పైగా నాగావిద్రోహులు మరణించారని ఇక్కడికి చేరిన విశ్వసనీయ వార్తలవల్ల తెలుస్తున్నది

గాయపడినవారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉన్నట్టు వార్తలు వచ్చాయి

1964 సెప్టెంబరులో శాంతి విరమణ ఒప్పందం జరిగిన తర్వాత ఇంత భారీయెత్తున సంఘర్షణ జరుగలేదు.

సుభాష్ అడవులలో ఉదయం ఈ సంఘర్షణలు ప్రారంభమైనట్టు గంటల సేపు కొనసాగినది.

ఈ సంఘర్షణ తర్వాత మళ్లీ పోరాటమేమీ జరగలేదు.

సంఘర్షణ అనంతరం నాగావిద్రోహులు శిబిరం ఖాళీ చేసి వెళ్లారు.

వైనామంది తిరిగివచ్చిన నాగావిద్రోహులు కొంత కాలంగా ఈ శిబిరంలో ఉంటున్నట్టు భావిస్తున్నారు.

జోమా అనే మన సైనిక ప్రధాన కార్యస్థానానికి సరిగ్గా మైలుదూరంలోనే ఈ శిబిరం ఉన్నది. దీని ఉనికిని ఈ మధ్యనే కనుగొన్నారు.

మంత్రివర్గ సమావేశం

నాగాలాండ్ మంత్రివర్గం నేటి ఉదయం ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి పరిస్థితిని సమీక్షించినట్టు పి.టి.ఐ. వార్త.

సంఘర్షణలను గురించిన వివరాలు అందలేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేసారు.

గాయపడిన వ్యక్తులను సెక్యూరిటీ సిబ్బంది ఆస్పత్రిలో చేర్చారు. భారీ వర్షం మూలాన మరణించిన వారి శవాలకు దేహాలను కొండ ప్రాంత మండలికి తీసుకురావడానికి వీలులేకపోయిందని సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేసారు

ప్రధానికి టెలిగ్రామ్

అజ్ఞాత నాగాశిబిరపై సైనికుల దాడికి ఆక్షేపణ తెలుపుతూ అజ్ఞాత నాగాల అధ్యక్షుడు ప్రధానికి ఒక టెలిగ్రామ్ పంపించారు. సైనికులు శాంతి విరమణ ఒప్పందం ఉల్లంఘన చర్యలను అవలంబిస్తే భారత ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

కోహిమాలో నేడు పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది. ఈ రోజు పలువురు నాగా విద్రోహులను సైనికులు నిర్బంధించారు.

నాగాలాండ్ అంతటా భద్రతపర్యాట్లను కట్టుదిట్టంచేస్తూ సైనికులు చర్యలను గైకొన్నారు

చర్చాయకులు నేటి ఉదయ సమావేశమై చర్చలు జరిపారు. రాష్ట్రంలో శాంతి సంతతగుగాను కేంద్రపాలితప్రాంతంగాను ఏర్పడవలసిన చర్చాయకులు విజ్ఞప్తి చేయడానికి నిశ్చయించారు.

అమెరికాలో అరగంటకొకరు తుపాకీ దెబ్బకు ఆహుతి

వాషింగ్టన్, జూన్ 9 (యు పి. ఐ)

వియత్నామ్ యుద్ధంలో మరణిస్తున్న అమెరికన్లకంటె, అమెరికాలో అమెరికన్ తుపాకులకే బలియవుతున్న అమెరికన్లపట్ల ఆ దేశపు ప్రజలు ఆందోళన పడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది ఈవిధంగా రోజుకు 60 మంది లేదా అరగంటకొక్కరు మరణిస్తున్నారు.

అమెరికాలో మాంసాహారులు సుఖాయాసంగా కొనుక్కోవచ్చు ఇతర దేశాల ప్రజలకు ఇది నమ్మశక్యం కానిదిగా తోచవచ్చు కాని నిజమైన నిజం

అమెరికాలో ఎవరైనా కానీ ఒక్కరు కొనుక్కొని స్వయంగా నడుపుతూ వాలు చేతి డ్రైవర్ల పరీక్షలో ఉత్తీర్ణులై, కారును రిజిస్టర్ చేయించుకోవాలి. కాని తుపాకీ కొనుక్కోవడానికి మాత్రం ఏ పరీక్షలోనూ ఉత్తీర్ణుడు కానవసరం లేదు చేతిలోని పెక్కు రాష్ట్రాలలో ఆ ఆయుధాన్ని రిజిస్టర్ చేయు చుట్టూ ఎలాంటి అవసరం కూడా లేదు. అమెరికాలోని 50 రాష్ట్రాలలోనూ ఏడు రాష్ట్రాలలో మాత్రం పోలీసుల పర్మిట్ లేకుండా పిస్తోలుగాని రివాల్వర్ గాని కొనుక్కోవడానికి వీలులేదు. ఈ ఏడు రాష్ట్రాలలోకూడా రైఫిల్ గాని, తుపాకిగాని కొనుక్కోవడానికి ఏ విధమైన పరిమితులు అవసరం లేదు.

అమెరికాలో ఎన్నిమారణాయుధాలున్నాయో ఎవరికీ తెలియదు ఐదు కోట్లకు తక్కువకాదేనని ఇరవై కోట్ల వరకూ ఉండవచ్చునని అంచనా. అంటే అమెరికా జనాభాలో స్త్రీలు, పురుషులు, బాలలతోసహా తలకొక్క తుపాకీ ఉన్నదన్న మాట.

అమెరికాలో గత సంవత్సరం తుపాకుల ద్వారా 6500 హత్యలు జరిగాయి. బ్రిటన్, పశ్చిమ జర్మనీ, జపాన్, కెనడా దేశాలలో దేనిలోనూ వంద హత్యలుకూడా జరగలేదు ఏదో ఒక రకమైన తుపాకీని ప్రేలుకుని సుమారు పదివేల మంది అమెరికన్లు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రమాదవశాత్తు తుపాకులు ప్రేలి సుమారు 2500 మంది మరణించారు. ఈవిధంగా గత సంవత్సరం తుపాకీ దెబ్బల ఫలితంగా మొత్తం 19000 మంది మరణించారు.

అమెరికాలో ఈ కలుపారంభంముందే తుపాకీ కాల్పుల ఫలితంగా మనూను వీడున్నర లక్షల మంది మరణించారు అంటే ప్రథమ ప్రపంచ యుద్ధంలో మరణించిన వారికి 14 రెట్లు రెండవ ప్రపంచ యుద్ధంలో మరణించిన వారికి పాతిక రెట్లు మూడు రెట్లు జనం మరణించారు.

బెంగాల్‌లో కీలక దశ కాంగ్రెస్‌లో విలీనం

కార్యవర్గ నిర్ణయం చెల్లదని కబీర్ వర్గం సవాలు

కలకత్తా, జూన్ 9 (పి టి ఐ, యు ఎన్. ఐ)

శాంతిగెస్‌లో విలీనమై పోవాలని భారతీయ లోక్‌దళ్ కార్యవర్గం నేటి ఉదయం అత్యవసర సమావేశంలో నిర్ణయం గైకొనగా ఆ నిర్ణయం చెల్లదని హుమయూన్ కబీర్ వర్గం ఆ తరువాత ప్రకటించింది.

పశ్చిమ బెంగాల్ శాంగ్రెస్‌లో పార్టీని విలీనంచేసే విషయంపైన, మూడవ సంఘటనను ఏర్పాటు చేసే విషయంపైన లోక్‌దళ్ కార్యవర్గంలో అనేక ఇంతకుముందే విభేదాలు ఏర్పడినాయి

డాక్టర్ పి. సి. ఘోష్, హుమాయూన్ కబీర్ ల నాయకత్వాన జరిగిన పార్టీ సర్వదింది. ఆ నాయకులిరువురూ కార్యవర్గ సమావేశానికి హాజరైనారు. మొత్తం 20 మంది సభ్యులలో 18మంది ఆ సమావేశానికి హాజరైనారు.

శాంగ్రెస్‌లో తిరిగి లోక్‌దళ్ వారిభవిష్యత్తుగురించి శాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను డాక్టర్ ఘోష్ వివరించినట్టు తెలుస్తున్నది.

శాంగ్రెస్‌లో లోక్‌దళ్‌ను విలీనం చేయడంపై ఘోష్, కబీర్ లు అధ్యక్షత వహించిన సమావేశం జరగనుంది. ఆ సమావేశాన్ని మళ్లీ వర్తించడానికి నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

శాంగ్రెస్‌ను, ఐక్యసంఘటనను ప్రత్యామ్నాయంగా మరో సంఘటనను ఏర్పాటుచేసి మధ్యాంతర ఎన్నికలలో పోటీచేయడం సాధ్యంకాదని సభ్యులలో అధికసంఖ్యాకులు అభిప్రాయపడ్డారు. మూడవసంఘటన ఏర్పాటు ప్రతిపాదనను పదిమంది వ్యతిరేకించగా ఎనిమిదిమంది బలపరిచారు,

శాంగ్రెస్‌లో చేరిపోవాలనే ప్రతిపాదనను 12మంది బలపరచగా ఆరుగురు వ్యతిరేకించారు. కాబట్టి మెజారిటీ వోటుతో ఆ ప్రతిపాదనను కార్యవర్గం ఆమోదించినట్టు ఒకవర్గంవారు అంటున్నారు.

కబీర్ వర్గం వ్యతిరేకత

అయితే పార్టీభవిష్యత్తుకు సంబంధించినటువంటి నిర్ణయాలను గైకొనే అధికారం కార్యవర్గానికి లేదనీ పార్టీ మహాసభకు మాత్రమే ఆ అధికారంఉన్నదనీ హుమయూన్ కబీర్ వర్గం పేర్కొనగా మైత్రి ఒక తీర్మానం చేసింది.

అసలు దళ్ అస్తిత్వాన్ని గురించి కార్యవర్గ కొన్ని ప్రశ్నలను లేవదీయడం విచారకరమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కార్యవర్గం ఏ అభిప్రాయం ప్రకటించినా అది కేవలం సిఫార్సు మాత్రమే అవుతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

బెంగాల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయానికి సన్నాహాలు

ఎ. ఐ. సి. సి పరిశీలకునిగా శంకర్ దయాళ్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 9 (యు. ఎన్. ఐ)

పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికలలో పోటీచేయవలసిన కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక వ్యవహారాలలో ఎ. ఐ. సి. సి. పరిశీలకునిగా డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను నియోగించారు

అభ్యర్థుల నిర్ణయించే పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ వేల మధ్య ప్రాంతంలో తొలిసమావేశం జరపగలదని భావిస్తున్నారు. అభ్యర్థుల నిర్ణయం పూర్తిఅయ్యేలోగా పి. సి. సి. పలుసార్లు సమావేశం కాగలదని భావిస్తున్నారు.

సూనెమిల్లులో అగ్ని ప్రమాదం: 75 వేల రూపాయల ఆస్తి నష్టం

రాజోట్, జూన్ 9 (యు. ఎన్. ఐ)

జోధాగఢ్ జిల్లా మాన్‌గ్రోల్ పట్టణంలోని ఒక సూనెమిల్లులో నిన్న అగ్నిప్రమాదం సంభవించిన. ఫలితంగా 75వేల రూపాయల విలువగల ఆస్తి ధ్వంసమైనట్టు ఇక్కడకు సమాచారం అందినది.

మిల్లు కార్మికుల సహాయంతో స్థానిక అగ్నిమాపకదళం వారు అమంటలను అదుపులోకి తెచ్చారు.

పాక్ రక్షణ వ్యయం 10 శాతం హెచ్చింపు

రావల్పిండి, జూన్ 9 (రాయిటర్)

రక్షణ వ్యయం సుమారు 10 శాతం పెంచినట్టు పాకిస్తాన్ నిన్న ప్రకటించినది.

పాకిస్తాన్ గత సంవత్సరం రక్షణ వ్యయం పది శాతం తగ్గించినప్పటికీ ఇండియా అందుకు అనుగుణంగా వ్యవహరించనందున యీ యేడు పాకిస్తాన్ రక్షణ వ్యయం పెంచవలసి వచ్చినదని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి అన్నారు.

పాకిస్తాన్ ఆర్థిక మంత్రి శ్రీ వజీర్ నిన్న జాతీయ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతూ 245 కోట్ల రూపాయలను రక్షణవ్యయానికి కేటాయించినట్టు చెప్పారు. గత సంవత్సరం పాకిస్తాన్ 228 కోట్ల రూపాయలకు రక్షణశాఖ కాలాన్ని చెల్పించినది.

జూలై నుండి ప్రారంభమయ్యే పాకిస్తాన్ ఆర్థిక సంవత్సర నుండి యీ కొత్త బడ్జెట్ అమలులోకి వస్తుంది.

హిమాలయ ప్రాంతంలో నిక్షిప్త ఖనిజ సంపద కనిపెట్టే పరిశోధనలు

త్వరలోనే ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 9 (యు. ఎన్. ఐ)

హిమాలయాలలో నిక్షిప్తంగా ఉన్న ఖనిజ సంపదను కనిపెట్టడానికై ప్రభుత్వం త్వరలోనే హిమాలయ భూగర్భ పరిశోధక సంస్థను ఏర్పాటు చేయనున్నది.

హిమాలయ భూగర్భానికి, శాస్త్రతత్వానికి సంబంధించిన వివిధ అంశాలను గురించి పరిశోధనలు జరపడానికై ఈ సంస్థ ఫెలోషిప్పులు, పదుపాయాలు కల్పిస్తుంది. పరిశోధకులు అభ్యసనపూర్తి కలుపుకొని తాము జరిపిన పరిశోధనల గురించి చర్చించుటానికి కేంద్రంగా కూడా ఈసంస్థ ఉపయోగపడుతుంది.

కాశీవిద్యాపీఠ్ రిజిస్ట్రార్ విజయ్‌శంకర్ మృతి

వారణాసి, జూన్ 9 (యుఎన్ఐ)

కాశీ విద్యాపీఠ్ రిజిస్ట్రార్ శ్రీ విజయ్‌శంకర్ హైదరాబాద్‌లో గతరాత్రి ఇక్కడ మృతి చెందారు. ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

అర్లింగ్టన్‌లో కెన్నెడి భౌతికకాయానికి సమాధి

వాషింగ్టన్, జూన్ 9 (రాయిటర్)

హంతకుని తుపాకిగుండ్లకు గురియై మరణించిన రాబర్ట్ ఫ్రాన్సిస్ కెన్నెడి భౌతికకాయాన్ని అర్లింగ్టన్‌లోని జాతీయ స్మశానవాటికలో ఆయన సోదరుడు ప్రెసిడెంట్ కెన్నెడి సమాధి ప్రక్కగా సమాధిచేసారు

అమెరికాఅధ్యక్షపదవికి పోటీచేస్తున్న న్యూయార్క్ డెమొక్రాటిక్ సెనేటర్ రాబర్ట్ కెన్నెడి భౌతికకాయాన్ని రాత్రి దీపాలవెలిగిన తరువాత భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం అధికార లాంఛనాలు, ఆడంబరాలు లేకుండా సమాధిచేసారు.

ప్రెసిడెంట్ జాన్సన్ అమెరికాలోఉన్న జాతీయులు సెనేట్, కాంగ్రెస్ సభ్యులు విదేశీ దౌత్యాధికారులు, కెన్నెడి కుటుంబ సభ్యులు తలలువంచుకొని నిలబడ్డారు.

రాబర్ట్ కెన్నెడిగారి ఎథెల్ భౌతికకాయానికి ముందు మోకరిల్లి ఒక నిముషం మౌనంగా ప్రార్థనచేసి అనంతరం భర్త శిరస్సుమీద ముద్దు పెట్టుకున్నారు అనంతరం కెన్నెడి కుమారులు, కుమార్తెలు కూడా అవిధంగానే తండ్రి శవం ముందు మోకరిల్లి శిరస్సును ముద్దు పెట్టుకున్నారు.

సమాధివద్ద ప్రార్థనలు పూర్తికాగానే ప్రెసిడెంట్ జాన్సన్ దంపతులు ముందు వచ్చి కెన్నెడి కుటుంబ సభ్యులకు పలకరింపులు చెప్పారు.

శవపేటికను సమాధిలో పెట్టడానికి కొద్దిసేపట్లో ముందుగా వచ్చి కెన్నెడి సతీ, కుటుంబసభ్యులు స్మశానవాటికలోనికి వెళ్ళిపోయారు వారివెనుక ప్రెసిడెంట్ జాన్సన్ దౌత్యాధికారులు తలలువంచుకొని బయటకు నడిచారు.

క్రైస్తవ మతాధికారుల ప్రార్థనలు, బ్యాండ్ ఆలాపనలమధ్య శవపేటికను సమాధిలో పెట్టారు.

తమిళనాడ్ పి. సి. సి. కి వచ్చినప్పుడు మొరార్జీకి నల్లజెండాల ప్రదర్శన

డి. యం. కె. నాయకుల నిర్ణయం

మధురై, జూన్ 9 (యు ఎన్.ఐ)

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఈనెల 22వ తేదీన శ్రీ మొరార్జీదేశాయ్ రాజధానిలోనికి వచ్చినప్పుడు నల్లజెండాల ప్రదర్శన జరపాలని శ్రీ నెల్లి పూత్తూరు తాలూకా డి. యం. కె. కార్యదర్శి సంకల్పించారు.

మద్రాస్ మంత్రులకు వ్యతిరేకంగా విచక్షణారహితమైన రీతిలో కాంగ్రెస్ వారు నల్లజెండాల ప్రదర్శన జరపుతున్న విషయాన్ని ఉపప్రధాని దృష్టికి తీసుకువచ్చే నిమిత్తం అవిధంగా సంకల్పించినట్టు ఆయన తెలిపారు.

తీవ్రవాదులతో రహస్య స్థావరం నుండి నిపుణ

పౌరంగాబాదులో తిరిగి కర్ఫ్యూ విధింపు

పౌరంగాబాద్, జూన్ 9 (పి టి ఐ)

పౌరంగాబాదులో నేడు ఉదయం నుండి రేపు ఉదయం 6 గంటల వరకు తిరిగి కర్ఫ్యూ విధించారు.

అవును దంపివేయబడినన్న కారణంగా చెలరేగిన మతకల్లోలాలను అణచడానికి జిల్లా మెజిస్ట్రేటు ఈ ఉత్తర్వు జారీ చేశారు.

శాంతిభద్రతల రక్షణనిమిత్తం రప్పించిన సైనికదళాలను నేడు ఉపసంహరించుకున్నారు. శాంతిస్థాపనలో తోడ్పడాలని 50 మంది పౌరప్రముఖులకు మహారాష్ట్రప్రభుత్వ రెవెన్యూ శాఖ ఉపమంత్రి శ్రీ కళ్యాణరావుపాటిల్ విజ్ఞప్తి చేశారు.

నిన్నటి కాల్పులలో ఇద్దరుమరణించినట్టు శ్రీ పాటిల్ ప్రకటించారు

ఒకవ్యక్తి కత్తిపోట్లుగాయాలతో మరణించారని పుకారు వ్యాపించింది కాని అధికారికంగా ధృవీకరణ జరుగలేదు. భారీయెత్తున లూటీలు పాల్పడినప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు. నిన్నటి సంఘటనలలో 18 మంది కి గాయాలు తగిలాయి. 16మంది పోలీసు అధికారులుకూడా గాయపడ్డారు.

కింగ్ హంతకుని కోసం అమెరికా ఉన్నతాధికారి లండన్ రాక

లండన్, జూన్ 9 (ఎ పి)

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్‌ను హత్య చేసిన జేమ్స్ అర్ల్ రేను బ్రిటిష్ ప్రభుత్వం ద్వారా పట్టుకొని త్వరగా అమెరికాకు తీసుకొని వెళ్ళడానికి అమెరికా అసిస్టెంట్ అటార్నీ జనరల్ ఫ్రెడ్ విన్సన్ నేడు ఇక్కడికి వచ్చారు. రేను ఎప్పుడు, ఎలా అమెరికాకు తీసుకొని వెళ్ళేది చెప్పడానికి ఆయన నిరాకరించారు.

అయితే, రేను తీసుకొని వెళ్ళడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించినా అతనిని తన వెంటనే పంపిస్తారో లేదో నని ఆయన అనుమానం వ్యక్తంచేశారు.

మంత్రి కె.యల్. రావు కాబూల్ చేరిక

కాబూల్, జూన్ 9 (పిటిఐ)

భారత ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె.యల్ రావు ఆఫ్ఘనిస్తాన్‌లో పర్యటనకై నేడు ఇక్కడికి వచ్చారు.

అమెరికాలో అరగంటకొకరు తుపాకీ దెబ్బకు ఆహుతి

పైవేటు వైద్యుల గుర్తింపునకై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 9

విద్యాయోగ్యతలు లేకుండా ప్రైవేటుగా వైద్యవృత్తి నవలంబిస్తున్న వారు పెక్కుమంది వేడెక్కడ సమావేశమై తమను గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేశారు.

ప్రైవేటు వైద్యులసంఘం రెండవ వార్షిక సమావేశం బృందావన్ హోటల్‌లో జరిగినప్పుడు వారు ఈ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభించారు. ప్రైవేటు వైద్యులు ఇబ్బందులకు గురికావడం తనకు బాధాకరంగా ఉన్నదని, వారి సమస్యలపట్ల తనకు సానుభూతి ఉన్నదని ఆయన అన్నారు. అయితే ప్రభుత్వం వారిని గుర్తించడంగురించి మాత్రం ఆయన ఎటువంటి హామీ ఇవ్వలేదు.

ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు. విద్యాయోగ్యతలుగలవారికి, అటి లేనివారికి మధ్యతేడా ఉండడం అవసరమనికూడా ఆయన అన్నారు.

విద్యార్హతలు లేని వైద్యులు కొందరు అవి ఉన్నవారికంటే ఎక్కువ అనుభవజ్ఞులు అన్నమాటనిజమే కాని ఈ అవకాశాన్ని ఒక నియమంగా రూపొందించరాదని ఆయన అన్నారు.

విద్యార్హతలుగల వైద్యులు గ్రామీణప్రాంతాలలో పనిచేయడానికి విముఖులుఅన్న ప్రైవేటు వైద్యుల వాదన సరియైనదికాదని మంత్రి అన్నారు. మంత్రులఅల్లుండ్లు, ఉన్నతాధికారుల కుమారులు అయిన వైద్యపట్టభద్రులు మాత్రమే పట్టణాలలో ఉండడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన హాస్యోక్తిగా అన్నారు.

కేంద్ర సంఘాధ్యక్షుడు డాక్టర్ ఆర్. కె. భరద్వాజ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు ప్రైవేటు వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ పి. నారాయణ ఎరిని రక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. ఎస్. పద్మేశా, శ్రీ జి. ఎస్. రావు కూడా ప్రసంగించారు. అంతకుముందు రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సంపూర్ణం మంత్రికి స్వాగతం చెప్పారు.

మద్రాస్ పి.యు.సి. పరీక్ష పత్రాలు వెల్లడైన కేసులో ముగ్గురి అరెస్టు

మద్రాసు, జూన్ 9 (పిటిఐ)

గత పరీక్షలో వెలలోఅరిగిన పి.యు.సి పరీక్షలలో కొన్ని ప్రశ్నాపత్రాలు ముందుగా బయటపడిన సంఘటనను పురస్కరించుకొని నగర సేర పరిశోధక విభాగంవారు ముగ్గురిని అరెస్టుచేసారు.

ఆ ముగ్గురిలోనూ ఇద్దరునగరంలోని ఒక కళాశాలలో పనిచేస్తున్నారు. మూడవవ్యక్తి నగరంలోని వ్యక్తిగాడు మద్రాస్ రాష్ట్రంలోనే ఒకకళాశాలలో డిమాన్ స్ట్రేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి అని పోలీసులద్వారా తెలిసింది.

విశ్వవిద్యాలయం నుండి ప్రశ్నాపత్రాల కట్టలు తీసుకురావలసినదిగా మొదటి ఇద్దరిని కళాశాల అధికారులు పంపారనీ, విశ్వవిద్యాలయ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు తీసుకునివారు డిమాన్ స్ట్రేటర్ ఇటికి వెళ్ళి అక్కడ అకట్టల నుండి ఒక్కొక్క పత్రం తీసారనీ తెలిసింది. నగరంలోనే పనిచేసే ఆ డిమాన్ స్ట్రేటర్ అప్పుడు నగరంలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

సేలమ్, కోయంబత్తూర్ వదితర ప్రాంతాల వారికి ఆ ప్రశ్నాపత్రాలను ఆ తరువాత అమ్మినట్టు పోలీసులు చెప్పారు.

ఈ కేసులో మరి కొందరు దిని కూడా అరెస్టు చేయవచ్చని పోలీసులు అన్నారు.

సింహళ సైనికులకు శిక్షణ ఇవ్వడానికి అమెరికా సంసిద్ధత

కొలంబో, జూన్ 9 (పిటిఐ)

సింహళ సాయుధ బలాలకు అమెరికాలో శిక్షణ ఇవ్వగలమనే అమెరికా ప్రతిపాదనను సింహళ రక్షణ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలు పరిశీలిస్తున్నట్టు "డెయిలీ మిర్రర్" అనే పత్రిక తెలిపింది.

సైనికాధికారులకు శిక్షణ ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు చేసినట్టు ఆ పత్రిక తెలిపింది.

వరంగల్ ఆస్పత్రి సిబ్బంది సమ్మె

వరంగల్, జూన్ 9 (పి టి ఐ)

ఇక్కడ ఎమ్. జి. ఎమ్, ఆస్పత్రిలో గత మూడురోజులుగా వాల్గవ తరగతి సిబ్బంది సమ్మెచేస్తున్నారు.

కొద్దిరోజులక్రితం ఆస్పత్రిలోని ఒక డాక్టరు పై దెయ్యిచేసుకొన్నారన్న ఆరోపణపై వాల్గవతరగతి ఉద్యోగులు ఇద్దరిని పోలీసులు కస్టడీలో తీసుకువచ్చారు. ఈ ఇద్దరిని విడుదల చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు.

వాల్గవ తరగతి సిబ్బంది సమ్మెవల్ల ఆస్పత్రి నిర్వహణ సరిగా సాగలేదనీ ఆస్పత్రి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రముఖ జర్నలిస్టు ఈశ్వరదత్ అస్తమయం

న్యూఢిల్లీ, జూన్ 9 (పి.టి.ఐ)

సుప్రసిద్ధ జర్నలిస్టు శ్రీ కె. ఈశ్వరదత్ నేటి మధ్యాహ్నం 1-40కి కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 69 సంవత్సరాలు.

మరణించిన సమయానికి ఆయన వద్ద కుమారుడు గోపాలరత్నం, కుమార్తె త్రివేణి, సోదరుడు ఆనంద మోహన్ ఉన్నారు.

క్యాన్సర్ వ్యాధి పీడితుడైన శ్రీ ఈశ్వరదత్తును వైద్య చికిత్సకై వారంలో అలర్జితం సర్జరీ జరగ అస్పత్రిలో చేర్చారు. వ్యాధి నిన్న రాత్రి ప్రకోపించినది. నేటి మధ్యాహ్నం 1-40 గంటలకు ఆయన మరణించారు.

ఆయన భౌతిక కాయాన్ని కారోల్ బాగ్‌లోని ఆయన నివాస గృహానికి తరలించారు.

కేంద్ర మంత్రులు డాక్టర్ కె.యల్ రావు శ్రీ జగన్నాథరావు, ఢిల్లీలోని పత్రికా విలేకరులు పెక్కుమంది మిత్రులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి సంతాపం

శ్రీ కుందూరి ఈశ్వరదత్తు మృతిపట్ల ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతాపం ప్రకటించారు ఆయన గొప్పరచయిత అనీ అగ్రశ్రేణి పత్రికారచయితఅనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తన సందేశంలో అభివర్ణించారు.

విజ్ఞానసర్వస్వం

శ్రీ ఈశ్వరదత్తు విజ్ఞాన సర్వస్వమని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు. ఆయన అద్వితీయ ప్రతిభా సంపన్నుడనీ, భారతీయ పత్రికారచయితలలో అగ్రగణ్యుడనీ శ్రీ నరసింహారావు అన్నారు.

శ్రీ ఈశ్వరదత్తు గొప్ప జర్నలిస్టనీ ఆయన మృతిపట్ల దేశానికి తీరనిలోటు ఏర్పడినదనీ కేంద్ర మంత్రి శ్రీ రామయ్య అన్నారు.

హైదరాబాద్ నగరంలో జర్నలిస్టులు నేడు సమావేశమై ఈశ్వరదత్తు మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించారు. ఆయన గొప్ప రచయితఅనీ, పండితుడనీ, సమతాశీల వ్యక్తులూ. వ్యవహారాలను గురించి ఆయనకు తుల్యమైన పరిజ్ఞానం కలదనీ ఆయన మృతివల్ల వృత్తికి తీరని నష్టం వాటిల్లినదనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

హైదరాబాద్ ప్రెస్‌రిపోర్టర్స్ క్లబ్ కూడా ఒక సంతాప తీర్మానం ఆమోదించినది.

జీవిత సంగ్రహం

సర్దార్ ఫిజిక్కర్, కోటంరాజు రామారావువంటి వ

సత్యసాయితో సంభాషణ

"పంచిని పెంచడమే చెడుకు విరుగుడు"

ట్రిణ్ ణ్ ణ్ ణ్ ... ట్రిణ్ ణ్ ణ్ ణ్ ...

"హల్లో"

"నేను ర.వీ. రావు మాట్లాడుతున్నా పాయంత్రం ఐదు గంటలకు ఫ్రీగా వీలౌతుంది"

"థాంక్యూ థ్యాంక్యూ... ఎవరెవరు వస్తున్నారు?"

"సీ. రావు. గారూ, పీరూ... ఇంకా... మీ ఇష్టం... ఎవరినైనా పిలుచుకొని వస్తారా?"

"కిసేమి అనుకోలేదు."

"తప్పకరండి ఐదు గంటలకు కొంచెం ముందుగా... ఎక్కడో వెలుసుగా కృష్ణ మూర్తిగారిఇంట"

ఆఁ ఆఁ ... థాంక్యూ అగెయిన్... ఫోన్లాళ్లను చో కని పెట్టుకొన్న అవకాశం కల్పించినందుకు."

* * *

పాటి పాత్రికేయుడు, "రవీరా" గారికి వాడిక మరీ మరీ థాంక్స్ చెప్పిం కదా?

తలియకపోవచ్చు గాని ప్రతిఒక్క క్రియకు ఒక విధానం, ఒక సాధారణ మార్గం ఉంటుందని బాబా సమాధానం.

జన్మాంతరం...

అన్నకు అన్నకు మధ్య స్థితి ఏమిటి? మానవ జీవితాన్ని పుష్పంతో పోల్చారు బాబా.

పుష్పసౌందర్యం గాలిలో కలిసిపోయినట్లే అన్మాంతరం "నేను" అనే ప్రజ్ఞ ఎదులో మనిచివచ్చిరో అదులో కలిసిపోతుంది

అలా కలిసిపోతే జన్మలో ఆర్జించుకొన్న పాపపుణ్యాలు ఏమౌతాయి? ఉత్తర జన్మలో వాటి ప్రభావం ఎలా ఉంటుంది? మొదలైన ప్రశ్నలు బాగా మెదడులోకి వచ్చాయి గాని అడిగేఅవకాశం లేకపోయింది

ఆలోచనలు అగ్గిపుల్లలుగా ప్రశ్నలను సృష్టిస్తుంటే "జెప్పేది వినుబంగారం" అన్నారు బాబా.

(బంగార - బాబా వాత్సల్యతో ఎవరినైనా అలా సంబోధిస్తారు

వేదాంతవిచారణలో జన్మాంతరస్థితిని తెలుసుకోవడానికి ప్రయత్నించడం అంటే హీనమూ, అత్యున్నతమూ అయిన శిఖరాన్ని అధిరోహించడ వంటిదని గట్టిచిక్కట జారితే ఎక్కడ ఉంటామో తెలియదు

సమాజం ఎలా బాగుపడేది?

మన సమాజంలో బలహీన వెలుకుబడి కలిగిన వర్గం ఇతరులపై పెత్తనం చెలాయిస్తుంటే దళితవర్గం అళక్కలై బాధపడవలసి వస్తున్నదికదా? దీనికేమి పరిష్కారమార్గం లేదా? మీ రేమీ చేయలేకా? అని ఆవేదనపడిన "సీ రావు" గారికి సమాధానమిస్తూ మంచిని పెంచడమే చెడును తొలగించడానికి పరిష్కారమన్నారు బాబా. చెడును (దుర్మార్గాన్ని) ఖండిస్తూ మంచిని ప్రోత్సహించాలి అనుకు చెడును పట్టుకొనుటకు పోవడం. మంచిని పెంచడానికే కృషిచేయడం ఉత్తమ మార్గం. సమాజాన్ని వదలిపెట్టి మానవుడు జీవించలేడు. కనుక సమాజానికి పరిమితంగా తెలుసుకొని దానిపై దృష్టిని కేంద్రీకరించాలి అందుకే సమాజసేవాభావాన్ని పెంపొందించడానికి తాను కృషి చేస్తున్నామని బాబా వివరించారు.

(సత్యసాయి సేవాసంస్థలు మన దేశంలో 2600 వరకు ఉన్నట్టు బాబా వెల్లడించారు. విదేశాలలోకూడా ఇవి కాస్త బలహీనంగా వ్యాపిస్తున్నాయి)

అన్నివిధాలా లోకానికి సేవచేయాలన్నదే తమలక్ష్యమని బాబా అన్నారు

"మనది త్యాగభూమి. యోగభూమి, భోగభూమిగా మారితే రోగభూమి అగుతుంది. రోగాలకు భోగాలే మూలం" అన్నారు బాబా.

భోగలాలసత్వం అనర్థాలకు దారితీస్తుందని. త్యాగబుద్ధిని అలవరచుకోవాలని బాబా తాత్పర్యమనిపించింది.

మహిమల "నిదర్శనం"

నిరసంపదలతో తులతూగుతున్నా హింస, వేర ప్రవృత్తి పెరుగుతున్న అమెరికాకు శాంతిధర్మాలబోధనునిగా బాబా ఇప్పుడు అక్కడికి వెళ్ళడం సముచితంగానే ఉన్నది.

అమెరికా పర్యటనను గురించిమాట్లాడుతున్న సందర్భంలో స్వామి వివేకానంద ప్రస్తావనతెస్తే తనను అలా పోల్చవద్దని బాబా అన్నారు

ఇటీవల మహేష్ యోగి ధ్యాన విధానం విదేశీయులను ఆకర్షించిన విషయం ప్రస్తావించగా బాబా అప్పుడు కూడా తనను ఎవరితోను పోల్చవద్దన్నారు. సందర్భవశాత్తు ధ్యానం అంత సులభమైనదేమి కాదన్న అభిప్రాయాన్ని బాబా వ్యక్తపరిచారు.

భారతీయ సంస్కృతి ఒకరు అమ్మేది కాని, మరొకరు కొనేది కాని కాదని, ఇందులో వ్యాపారం లేదని ఆయన ఉద్ఘాటించారు.

"మహిమల ప్రదర్శన..." అంటూ నేను ఏదో అడగబోతుంటే "అవి నిదర్శనాలేగాని ప్రదర్శనం కాదని" బాబా మధ్యలోనే వివరించారు.

ఒకరిని ఆకర్షించడానికి తాను మహిమలను చూపడంలేదని బాబా స్పష్టం చేసారు.

అంతకుముందే నలుగురు వెదవండికలకు బాబా విభూతిని స్పష్టించి ఇవ్వడాన్ని దృష్టిలో పెట్టుకొని అది తనను విభ్రాంతుడని చేసినదని మిత్రులలో ఒకరు వ్యాఖ్యానించగా అందులో భయపడవలసినదిగాని, విభ్రాంతి చెందవలసినదిగాని ఏమీ లేదని బాబా అన్నారు. ఎవరైనా నన్ను చూడటానికి వస్తే ఇద్దామని అనిపించి ఇవ్వడమేగాని మరొక కారణమేమీ లేదని ఆయన వివరించారు ఒక్క దండ్రులు బిడ్డలకు బిస్కెట్ కనిపెట్టుకోవడాన్ని ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు.

ఇంకా ఎన్నో మాట్లాడాలని అనుకొంటున్నా, వ్రాయకిర్యాఇతర అర్జటు పనులు ఉండటం మూలాన మామిత్రులు వెళ్లడానికి లేచి బాబాను సెలవు అడిగారు.

ఏమీ భయం లేదుగదా! అంటూ చమత్కరించి బాబా అరచేతిలో విభూతి స్పష్టించి మా అందరికీ పంచిపెట్టి, వెళ్లడానికి అనుమతి ఇచ్చారు.

పి. వెంకటేశ్వరరావు

వాణిజ్య బ్యాంకుల ప్రతినిధులతో దేశాయ్ చర్చలు

న్యూఢిల్లి, జూన్ 9 (పి.టి.ఐ)

వాణిజ్య బ్యాంకుల సాంఘిక నియంత్రణ పథకం అమలుపై బ్యాంకుల పాలక వర్గాల ప్రతినిధులతో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న సుమారు రెండున్నర గంటల సేపు చర్చించారు.

బ్యాంకర్లతో జరిపిన యీ సమావేశం, చర్చలు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని శ్రీ దేశాయ్ విలేకరులతో అన్నారు.

సాంఘిక నియంత్రణ పథకం అమలు మేరకు అవసరమైన చర్యలన్నిటినీ బ్యాంకులు గైకొంటున్నాయని, విధానాల మార్పులు అమలు జరిపే క్రమంలో కొన్ని స్వల్పమైన కష్టాలు దురుపడం సహజమని వాటి పరిష్కారానికి యత్నిస్తున్నామని శ్రీ దేశాయ్ అన్నారు.

చిన్నగోపతి గ్రామంలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలమధ్య ఘర్షణ

ఎనిమిది మందికి గాయాలు

హైదరాబాద్, జూన్ 8 (పిటిఐ)

ఖమ్మం జిల్లా చిన్నగోపతి గ్రామంలో గత గురువారంనాడు కమ్యూనిస్టులకు కాంగ్రెసు వాదులకు జరిగిన కొట్లాట ఫలితంగా కొందరు గాయపడినట్టు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది

ఈ గ్రామంలో తిరుపతయ్య అను కాంగ్రెసు సానుభూతిపరుని ఇటీవల కొందరు కమ్యూనిస్టులు దాడిచేసారని వారికి కాంగ్రెసు వాది శ్రీ వరసిహారెడ్డి ఇటీవల కూడా దాడి చేసారని. ఈ నివేదికలో పేర్కొన్నారు.

నరసింహారెడ్డి అమ్మవ్యక్తి తుపాకితో తమపై కాల్పులు జరిపినట్టు కమ్యూనిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. గాయపడినవారిని ఆస్పత్రిలో తరలించారు

ఖమ్మం పోలీసు డివ్యూటీ సూపరింటెండెంట్ ఈ మాదారం తెలియగానే ఈ గ్రామానికి వెళ్ళి అక్కడ బందోబస్తు ఏర్పాట్లు చేసారని తెలిసింది

సైనికోద్యోగాలకు రిక్రూట్మెంటు

హైదరాబాద్, జూన్ 9

సికింద్రాబాదులోని రిక్రూటింగ్ కార్యాలయం 219 క్లబ్ రోడ్డులో ఎం.టి. డైవర్లకొరకు జూన్ 10నుండి 14వ తేదీవరకూ, నేవీ డైరెక్ట్ ఎంట్రీ పేర్ల కొరకు జూన్ 12వ తేదీన సిగ్నల్ రెజిమెంట్ లోయ్స్ కొరకు జూన్ 8 నుండి 14వ తేదీవరకు రిక్రూట్మెంటు జరుగుతుంది

రిట్రెంచ్ మెంటుకు వ్యతిరేకంగా టీచర్ల ఉద్యమం

కార్యక్రమ నిర్ణయానికి 13 నుండి రాష్ట్ర సంఘ సమితి సమావేశం

హైదరాబాద్ జూన్ 9

ఉపాధ్యాయుల రిట్రెంచ్ మెంటుకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపితీరుతామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్యాంసుందరరావు ప్రకటించారు

ఈనెల 12వ తేదీనుండి రెండురోజుల పాటు అక్కడ జరిగే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సమితి సమావేశాలలో ఉద్యమ కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు.

కొఠారి కమిషన్ సిఫార్సుల అమలు విషయాన్ని గురించి, తెలంగాణాలోని స్థానిక సంస్థల ఆధ్యాపకుల పాఠశాలలోని ఉపాధ్యాయులకు రావలసిన జీతాలు గురించికూడా సమితి చర్చిస్తుందని శ్రీ శ్యామసుందరరావు తమ ప్రకటనలో తెలిపారు.

రిట్రెంచ్ మెంటు ఉత్తర్వులను ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకించిన 1967 మే నుంచి ఈ తేదీవరకూ జరిగిన సంఘటనలను వారిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఆ ఉత్తర్వులకు గురియైన వారి సంఖ్య ప్రతి జిల్లాలోనూ కొన్ని వందలవరకూ ఉన్నది రిట్రెంచ్ మెంటును ఉపాధ్యాయ సంఘం వ్యతిరేకించి తీరుతుందని శ్రీ శ్యామసుందరరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

5గ్యాలన్లకంటె తక్కువ పరిమాణంగల బాయిలర్లపై నిషేధం

ప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 9

1928వ సంవత్సరపు భారత బాయిలర్ల చట్టం క్రింద బాయిలర్ అంటే 5 గ్యాలన్లకంటే అధిక పరిమాణం కలిగి పీడనతో అవిరిఉత్పత్తి కొరకు మాత్రమే ఉపయోగించబడే పరికరాలు మూసివేయబడివున్న పాత్రలని అర్థం. ఇటువంటి బాయిలరు, డిజైను, నిర్మాణం విషయంలో 1950వ సంవత్సరపు భారత బాయిలర్ల నియమనిబంధనలలో నిర్దుష్టపరచబడిన విధంగా వుండాలి. 227కి లీటర్లకంటే ఎక్కువ పరిమాణం కలిగి 1950వ సంవత్సరపు భారత బాయిలర్ల నియమనిబంధనలలో నిర్దుష్టపరచబడిన విధంగా లేనటువంటి బాయిలర్లను కొంతమంది పారిశ్రామికవేత్తలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అటువంటి వాటిని ఉపయోగించడం ప్రమాదహేతువు అనిగాని అలా చేయడం భారత బాయిలర్ల చట్టం క్రింద నేరమనిగానీ వారు గ్రహించడంలేదు.

లఘుపారిశ్రామిక వేత్తలు ఇట్టి బాయిలర్లను కొనడంపట్ల అనాసక్తి చూపుతున్నట్లు గానూ, ఇవి 5 గ్యాలన్లకంటే తక్కువ పరిమాణం కలిగినవిగా భారత బాయిలర్ల చట్టం వీటికి వర్తించదని. కాబట్టి బాయిలర్ల శాఖ వీటిని తనిఖీచేసి ధృవపరచవలసిన అవసరం లేదని వీటిపరిధిలో వారు పారిశ్రామిక వేత్తలకు చెప్పుకుండడమే యిందుకు కారణమని తెలుస్తున్నది. భారత బాయిలర్ల చట్టం క్రింద నియమనిబంధనలకు పాటించకుండా కొన్ని ఇంజనీరింగ్ సంస్థలు ఉత్పత్తిచేసిన 5 గ్యాలన్లకంటే ఎక్కువ పరిమాణంకలిగిన అవిరిబాయిలర్లను కొనుగోలుచేయడం లేక వెలకొల్పడం లేదా ఉపయోగించడం తగదని ప్రభుత్వం యిందు మూలముగా పారిశ్రామిక వేత్తలకు హెచ్చరిక చేస్తున్నది.

రాష్ట్రపతి గౌరవార్థం హంగరీ ప్రెసిడెంట్ విందు

బుడాపెస్ట్, జూన్ 9 (పి.టి.ఐ)

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై హంగెరి, భారతదేశాల అభిప్రాయాల మధ్య సన్నిహితసామ్యం ఉన్నదని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

హంగెరి ప్రెసిడెంటులో సోమవారం తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ నిత్యసన్నిహిత సామీప్యతతో అతిదూరంలో ఉన్నప్పటికీ రెండు దేశాలమధ్య సన్నిహిత సంబంధాలు మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చునని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

పంచాంగం

సోమవారం, జూన్ 10

స్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ సంవత్సర జ్యేష్ఠ పూర్ణిమ రాత్రి గం 1-48 నిలవరకు. ఉదుపరి కృష్ణ పాడ్యమి అనూరాధ ఉదయం 19 01 నిలవరకు. తర్వాత జ్యేష్ఠ. వర్జ్యం మధ్యాహ్నం గం 3-01 నిలు మండి గం 4-25 నిలు వరకు

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, క్షౌరకర్మ సంబంధవిషయములకూ మాత్రమే శుభము స్వీకుర్యాత్. తృతీయాపరాన్నము ప్రారంభము శుభప్రదము అనియు తెలియపరుచుచున్నది.

శుభ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధవిషయములకూ, సంగీత నాట్య, చలనచిత్రరంగ సంబంధవిషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకుర్యాత్. విహారంగ సకలకూ శుభము.

వ్యాపారస్థ గమ:-మేషం 2 గారములు నూనెలు. నూనెగింజలు, స్టీలు లు, పేరు యశాతిశయముగా మండుకు ప్రవృత్తి జనరవార ధర హెచ్చును.

'రాజ్యాంగాన్ని సరిగా ఉపయోగిస్తే శ్రామికవర్గ శ్రేయస్సు రక్షణసాధ్యం'

కేరళముఖ్యమంత్రినంబూద్రిపాద్ ప్రకటన

పూణా, జూన్ 9 (పి టి ఐ)

పార్టీ మేనిఫెస్టో వ్యవస్థను కాపాడుకొంటే శ్రామిక జనావళి శ్రేయస్సు అను పరిరక్షణ చేయవచ్చని శ్రామిక ప్రజల విజయాలను బట్టి, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర సంకీర్ణప్రభుత్వాల ఏర్పాటును బట్టి తేలుతున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ చెప్పారు.

"పౌరహక్కుల మార్పుల సాధనకు కార్మికులు గుర్తించాలి ఉపయోగ. "అనే అంశంపై గోఖలే కాలేజీయార్థిక వ్యవహారాల సెక్షన్ వారు ఏర్పాటు చేసిన చర్చలో నిన్న ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అయితే దోపిడీకి సాధనంగా ఉన్న ప్రస్తుత పాటిలోర్డ్ వ్యవస్థను కార్మికులు గుర్తించి మార్చాలి అప్పుడు జ్ఞానాధారిత వ్యవస్థగా మార్చవచ్చునే కమ్యూనిజం పెట్టుకోలేదు. అటువంటి మార్పులకు వనికి పట్టి వ్యవస్థగా తీసివేసి క్రమేణ ప్రగతిశీలకరం. స్వార్థపరిశ్రమలు ఈ వ్యవస్థను కనుక ప్రయోజనకారకు వినియోగించుకుంటే అభివృద్ధి నిరోధక శక్తుల ప్రమాదాన్ని తట్టుకోవచ్చునని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

నగరంలో హిందీ శిక్షణ తరగతులు ప్రారంభం

సికింద్రాబాద్, జూన్ 9

లోయిస్ పల్లిలోని విజయ భారతి స్కూలులో ఈనెల రేపు హిందీ శిక్షణ తరగతులు ప్రారంభమైనవి. వచ్చేఆగస్టు నెలలో జరిగే దక్షిణభారత హిందీ ప్రచారసభవారు ప్రాథమిక మధ్యమ రాష్ట్రభాషా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈతరగతులలో శిక్షణ ఇస్తారు హిందీశిక్షణ తరగతులు ఉదయం 7గ లకు మండి 8-30 గంటలవరకు జరుగుతాయి

ఈ తరగతులలో మహాత్మాగాంధీ ప్రబోధ పరీక్షలకు తెలుగు, హిందీ, ఉర్దూభాషలలో శిక్షణ ప్రారంభమైనది మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాలు పూర్తి అయ్యేవరకు రెండుమాసాలలోపు పాఠ్యాయము ప్రతి కేంద్రములోను మహాత్మాగాంధీ పరీక్షలు నిర్వహించడమువుతుందని హిందీ ప్రచార్ శ్రీ వి. యస్. యస్. శర్మ తెలుపుతున్నారు.

రాష్ట్రవ్యాప్త ఉద్యమ నిర్వహణకు పంజాబ్ ప్రతిపక్షాల నిర్ణయం

అమృత్‌సర్, జూన్ 9 (పి.టి.ఐ)

రాష్ట్రపరిపాలన పరిస్థితి దారుణాతిదారుణంగా మించిపోతున్నదని పేర్కొనుచు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం జరపాలనిపంజాబ్ ఐక్యసమితి సమన్వయ సంఘం నిర్ణయించింది.

మెగా, జలంధర్ నగరాలలో నిరసన సభల ఏర్పాటు ద్వారా ఆ ఉద్యమాన్ని ప్రారంభించాలనిర్ణయించారు. అతరువాత కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు నిమిత్తం ఐక్య సంఘటన పార్టీలకు చెందిన జిల్లా ప్రతినిధులు సమావేశం ఈ నెల 23వ తేదీన జలంధర్‌లో జరుగుతుంది.

ఐక్య ఘటనసమన్వయ సంఘ సమావేశానికి అకాలీదళ్ నాయకుడు సంత్ ఫతేసింగ్ అధ్యక్షత వహించారు

తెలిపోలిఅరోపణలపై నలుగురిమంది రాజకీయ 'కార్యకర్తలను పోలీసులు ఇటీవల అరెస్టు చేసారని, వారిని వెంటనే విడుదల చేయవలసి వస్తే ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ తన తీర్మానంలో పేర్కొన్నది

మన్నూరులో విద్యార్థుల వేసవి శిబిరం

అచ్చంపేట జూన్ 8

అచ్చంపేట వేదాయతి సమితి నిర్ణయించిన దివ్య మన్నూరు గ్రామంలో గత నెల 26న ప్రారంభమైన విద్యార్థుల వేసవి సెలవుల శిబిరమునకు వనస్థలిలోనిలా పరివేష్టిత మైన విద్యార్థులు 60 మంది హాజరైనారు. శిబిరం పరిపాటి పాటు కొనసాగుతుంది.

రాష్ట్రస్థాయి ఖిక సంక్షేమశాఖలోర్డు ఆర్థిక సహాయంతో మహబూబ్‌నగర్ కమలాసెహాయ్ మహిళా మండలి దీనిని ఏర్పాటు చేసింది వివిధ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ వి. రామచంద్రరెడ్డి విద్యార్థుల శిబిరానికి డైరెక్టర్‌గా ఉన్నారు. జాతీయ సమైక్యతా దృక్పథాన్ని ఉత్తమ సమాజ జీవితంపాటించి సేవలపట్ల అనగా విద్యార్థులలో పెంపొందించడం ఉద్దేశ్యంతో శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనది.

శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ అచ్చంపేట సమితి అధ్యక్షుడు శ్రీ యం. గోపాలరెడ్డి, సమితి వి. డి లో శ్రీ సి. కె. అప్పారావు ప్రభృతులతో కలసి శిబిరము సందర్శించి అక్కడ జరిగిన కార్యక్రమాలను తిలకించారు.

విజయవాడ దుకాణం చోరీ కేసులో అనుమానితుని అరెస్టు

మద్రాసు, జూన్ 8 (పి టి ఐ)

ఇటీవల విజయవాడలోని ఒక దుకాణంలో 58 వేల ఎనిమిది రూపాయల నగదును అపహరించి పరారైన వ్యక్తిని మద్రాసు పోలీసులు అరెస్టు చేసి తాని వద్ద మిగిలిఉన్న 80 వేల రూపాయల చోరీధనాన్ని స్వాధీనపరుచుకొన్నారు.

అరెస్టు అయినవ్యక్తి విజయవాడ పట్టణానికి చెందినవాడని అతని పేరు జి. చలపతిరావు అని, అతనిపోలీసు పోలీసులు గాలిస్తున్నారని మద్రాసు నగర పోలీసుకమీషనర్ శ్రీ పి. కుమారస్వామి విలేకరులకు తెలియచేసారు.

చలపతిరావు ఇక్కడ ఒక స్నేహితుని ఇంట్లో ఉండగా అతనిని పోలీసులు అరెస్టు చేసి గతరాత్రి విజయవాడకు పంపారు. అతనివద్ద ఉన్న కారును పోలీసులు స్వాధీనపరచుకొన్నారు. దొంగిలించిన డబ్బులో కొంత మొత్తంతో ఈకారును అతను కొన్నట్టు తెలుస్తున్నది.

అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఐదుగురి అరెస్టు

మద్రాసు, జూన్ 8 (పిటిఐ)

మద్రాసు శివార్లలో కరవరంపరగా జరిగిన దొంగతనాలందర్భంలో అరెస్టు అయిన దొంగల గుంపునుండి వేలాది రూపాయల సొత్తు స్వాధీనపరచుకొన్నట్టు అహ్మదాబాదు నగరాలమండి పోలీసు అధికారులు ఇక్కడికివచ్చారు.

ఈ దొంగలఖట్టు రాష్ట్రంలోని కొన్ని మెట్ట ప్రాంతాలకుచెందిన పట్టణాలలో చోరీ నేరాలు చేసినట్టు అధికారులు కనుగొన్నారు.

చోరీకేసుల సందర్భంగా అరెస్టు అయిన ఐదుగురు లోగడ నేరాలుచేసి శిక్షలు అనుభవించి సంవత్సరాన్ని పోలీసు అధికారులు తెలిపారు. మద్రాసునుండి ఢిల్లీకి వెళ్లిన ఒక పోలీసు అధికారి దొంగలను తమ వాయువులలో ఒకనిని అరెస్టు చేసినట్టు ఇక్కడివార్త అందినది.

దొంగలముఠా నగరంలో చోరీ నేరాలుచేసి ఢిల్లీకి వెళ్లారనీ, వారికి అక్కడ స్వంతఇళ్లు ఉన్నాయనీ, వారు చోరీ సొమ్మును అమ్మివేసారని నగర పోలీసు కమీషనర్ తెలిపారు.

ఖిలాయ్ ఉక్కుఫ్యాక్టరీ గత నెల ఉత్పత్తులు

న్యూఢిల్లీ, జూన్ 9

గడచిన మే నెలలో ఖిలాయ్ ఉక్కు కర్మాగారంలో 125 600 టన్నులు ఉక్కు కడ్డీలు తయారయ్యాయి.

సమీక్షా కాలంలో ఉక్కుకర్మాగారంలో 111,982 టన్నులు ఉక్కు రేకులు 60,948 టన్నులు ఉక్కు దిమ్మెలు తయారయ్యాయి. జరిగిన మే నెలలో ఉక్కుకర్మాగారంలో 5114 టన్నుల తిగెలు, 35,544 టన్నుల ఇనప పట్టాలు, దూలాలు ఉత్పత్తి అయ్యాయి.

మోచర్ల దత్తాత్రేయులు మృతిపట్ల మెదక్ భూమి తనఖాబ్యాంకు సంతాపం

మెదక్, జూన్ 9

ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార భూమితనఖాబ్యాంకు, మెదక్ డైరెక్టర్ శ్రీ మోచర్ల దత్తాత్రేయులు మృతిపట్ల సంతాపం తెలుపుతూ మెదక్ సహకార భూమితనఖాబ్యాంకు కార్యదర్శి ఒక ప్రకటన చేసారు.

1975 కల్లా 50 లక్షల టన్నుల ఎరువుల ఉత్పత్తికి పథకం

కేంద్ర పెట్రోలియమ్ మంత్రి అశోక్ మెహతా ప్రకటన

న్యూఢిల్లి, జూన్ 9 (పి.టి ఐ)

ఎరువుల విషయంలో ప్రస్తుతం గడ్డు పరిస్థితిని 1967లోవుంటే అధిగమించగలమని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతా ఆశాభావం ప్రకటించారు.

1975-76వ సంవత్సరానికల్లా 50 లక్షల టన్నుల ఎరువు ఉత్పత్తి చేయాలని చేశ ప్రభుత్వ ఆశయమని ఆయన చెప్పారు.

1970-71వసంవత్సరానికి 24 లక్షల టన్నుల నత్రజని ఎరువుఉత్పత్తి కావాలని లక్ష్యం నిర్ణయించారు 1975-76వ సంవత్సరానికల్లా అది 40లేక 50లక్షల టన్నులవరకూ పెరగవచ్చునిఅశిస్తున్నారు చెప్పారు.

ఎరువుల విషయంలో ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ ఎరువుల సంస్థ భారీపరిశ్రమలలో వ్రాసిన వ్యాసంలో శ్రీ అశోక్ మెహతా పై విధంగా చెప్పారు.

మన దేశంలోనే ఎరువుల ఉత్పత్తిని పెంచిన తమేర అధికం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని ఆయన చెప్పారు.

1970-71వసంవత్సరానికి 24 లక్షల టన్నుల నత్రజని ఎరువుఉత్పత్తి కావాలని లక్ష్యం నిర్ణయించారు 1975-76వ సంవత్సరానికల్లా అది 40లేక 50లక్షల టన్నులవరకూ పెరగవచ్చునిఅశిస్తున్నారు

కుటుంబనియంత్రణ పథకాలకువిశేషప్రచారం అవసరకత

జిల్లాకమిటీ సభ్యులకు కరీంనగర్ కలెక్టర్ ఉద్బోధ

కరీంనగర్, జూన్ 9

ఇటీవల ఇక్కడ జరిగిన కుటుంబ నియంత్రణకార్యక్రమాలకుసంబంధించిన జిల్లాకమిటీ సమావేశానికి కరీంనగర్ కలెక్టర్ శ్రీయుత్ యస్. మూలచంద్రయ్య అధ్యక్షత వహిస్తూ జిల్లాలో అమలు జరిపే కుటుంబనియంత్రణ కార్యక్రమానికి బహుళ ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు

1968-69వ సంవత్సరంలో జిల్లాలో 15900మ దివురుసులకున్ శాసనిరోధక శస్త్రచికిత్సలూపాలిపాలారకు 2లక్ష్యంగా రూపొందించడ మైనదని ఆయన చెప్పారు.

ప్రతిఅంశము అయప్రదమయ్యేటట్టు చూడవలసిందని కలెక్టర్ కుటుంబ నియంత్రణ పథకం అధికారులకు విజ్ఞప్తి చేస్తూ వీటినివచ్చే ఆగస్టు మాసాంతానికి పూర్తి చేయవలసిందని సూచించారు.

కుటుంబనియంత్రణ పథకం కార్యక్రమాలవల్ల ప్రజలలో ఆసక్తి పెంపొందించడానికిశ్రమ చేయాలని, ఈ పథకాన్ని పెక్కుమంది పాటించేటట్టు ప్రయత్నించవలసిందని గ్రామసర్పంచులకు కోరుతూ జిల్లాకమిటీ సమావేశ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు

కట్టమైసమ్మ దేవాలయం కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 9

